నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
బుధవారం | 22 నవంబర్ 2023 | పేజీలు 8

మత్స్య కార్మికులకు
# ప్రభుత్వం ఆర్థిక భరోసా



లబ్ధిదారులకు యూనిట్లను మంజూరు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్

- ఫిష్ ఆంధ్ర యూనిట్ల పంపిణీ
- నంద్యాల జిల్లా కలెక్టర్ సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ మన జీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఓఎన్‌జిసి కార్యకలాపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు నాలుగో విడత ఆర్థిక సాయంగా రూ. 161.86కోట్లను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి బటన్‌నొక్కి నగదు మొత్తాన్నినేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో మిగతా 2లో

శ్రీగిరిపై కొనసాగుతోన్న..
# కార్తీక రద్దీ..!





- కార్తీక దీపకాంతులతో శోభిలుతున్న శ్రీశైల క్షేత్రం
- నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనానికి భక్తులకు అనుమతి
- మార్మోగిన శివనామస్మరణ



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాల రద్దీ కొనసాగుతోంది. రోజువారీ భక్తుల తాకిడితో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాలు, క్షేత్ర ప్రధాన వీధులు పర్వదిన శోభితమై అలరారుతున్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగురాష్ట్రాల భక్తులు సైతం పెద్దసంఖ్యలో ఉండడంతో ఉచిత, శీఘ్ర,అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తజనంతో నిండిపోయాయి.ఆన్లైన్ ద్వారా స్వామివారి స్పర్శ దర్శనానికి టికెట్లు పొందిన భక్తులకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనానికి అనుమతించారు. ముందుగా పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు స్వామి అమ్మవార్లను మిగతా 2లో

పెండింగ్ ఫార్మ్స్
# త్వరితగతిన పరిష్కరించాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** ఓటర్ల జాబితాకు సంబం . దించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన సంబంధితాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులు, మండల స్పెషలాఫీసర్లు, ఎంపీడీవోలతో రీ సర్వే, హౌసింగ్, ఎలక్షన్స్, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు ఫార్మ్స్ ఎక్కువగా వస్తూనే ఉంటాయని, వచ్చిన ఫార్మ్స్‌ను ఎప్పకటిప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కి సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయడంలో పురోగతి లేదన్నారు. పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వేకు సంబంధించి 160గ్రామాల్లో విలేజ్ సర్వేయర్, వీఆర్ఓ లాగిన్‌లో డేటా ఎంట్రీ నవంబర్ 20వతేదీ లోపు పూర్తి చేయాలని చెప్పామని, 127 గ్రామాల్లో పూర్తి చేశారన్నారు. మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబం ధించి పురోగతి సాధించాలన్నారు. ఆడుదాం ఆంధ్రకు సంబంధించి కిట్లు వచ్చా యని, వచ్చే వారం నుంచి వాటిని షెడ్యూల్ ప్రకారంగా పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. టెలికాన్ఫరెన్స్‌లో నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, పత్తి కొండ ఆర్డీవో రామలక్ష్మి, ఇన్‌చార్జి హౌసిం గ్ పీడీ సిద్ధలింగమూర్తి, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

16 నెలలు గడుస్తున్నా చార్జ్ ఇవ్వని
# పంచాయతీరాజ్ అధికారి



- పంచాయతీరాజ్ డిఇగా పదోన్నతి వచ్చినా రికార్డులు ఇవ్వని వైనం
- తన కార్యాలయంలోనే శాఖకు సంబంధించిన రికార్డులు
- పనుల సమాచారం కోరగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పదోన్నతి పొందిన పంచాయితీ రాజ్ అధికారి తమ శాఖకు సంబంధించిన రికార్డుల చార్జ్‌ని 16 నెలల నుండి తమ కార్యాలయంలోనే ఉంచుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ... గతంలో బండి ఆత్మకూరు పంచాయితిరాజ్ ఏఈగా పనిచేసిన వెంకటరెడ్డి 2022వ సంవత్సరంలో డీఈగా పదోన్నతి పొందారు. బండి ఆత్మకూరు ఏఈగా వెంకటయ్యను జిల్లా అధికారులు బదిలీపై పంపించారు. డీఈగా పదోన్నతి పొందిన వెంకటరెడ్డి తన శాఖకు మిగతా 2లో

పంటలు చేతికివచ్చే వరకు
సాగునీరు అందించండి 7లో

ఉపాధ్యాయులు
సస్పెన్షన్ 8లో

# వైసీపీ దుష్టచతుష్టయనం ఓడింది

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బీటీనాయుడు

**కర్నూలు, మేజర్‌న్యూస్ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అవినీతి జరిగిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయడంతో వైసీపీ దుష్టచతుష్టయనం ఓడింద కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. మంగళవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. అందుకే కోర్టుకు ఆయనకు బెయిల్ మంజూరు చేసిందన్నారు. సీఐడీ పెట్టిన తప్పుడు కేసులో ఎలాంటి రుజువులు లేవన్నారు. చంద్రబాబును అరెస్టును జీర్ణించుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 156మంది గుండెపోటుతో మరణించారని, వారి కుటుంబా లకు తెలుగుదేశం పార్టీ తరపున సంతాపం వ్యక్తం మిగతా 2లో

సూర్య

బుధవారం | 22 నవంబర్ 2023

# శ్రీగిరిపై కొనసాగుతోన్న.. కార్తీక రద్దీ!



(మొదటిపేజీ తరువాయి)
దర్శించుకున్నారు. ఉదయం, సాయంత్ర వేళల్లో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపారాధనలు నిర్వహించుకున్నారు. దీంతో ఉభయదేవాలయ పరిసర ప్రాంతాలు కార్తీక దీపకాంతులతో శోభిల్లాయి.

**ఆకాశదీపం ఏర్పాటు :** కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకుని సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆలయ ధ్వజస్తంభానికిపై భాగంలో దీనిని ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభం వద్ద కార్తీక మాసం ముగింపు వరకు ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంత పుణ్యం లభిస్తుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకూరతాయని ప్రతీతి. ఈ పూజ కార్యక్రమాల్లో స్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసాద్ స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి.



**శ్రీకుమారస్వామి, నందీశ్వర స్వామీ బయలు వీరభద్ర స్వామివార్లకు ప్రత్యేక పూజలు**



శ్రీశైల క్షేత్ర పరివారమూర్తులకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా శ్రీ కుమారస్వామికి, నందీశ్వర స్వామికి,బయలు వీరభద్ర స్వామివార్లకు శాస్త్రోక్తంగా విశేష అభిషేక పూజలు జరిపించారు.

# వైసీపీ దుష్టచతుష్టయనం ఓడింది

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నామన్నారు. చంద్రబాబు పట్ల ఈ వైసీపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించిందన్నారు. వెంటనే తన పదవికి వైఎస్ జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తప్పక జగన్మోహన్‌రెడ్డిని ఓడించి ఇంటికి పంపాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, కె.పరమేష్, సోమిశెట్టి నవీన్, బాబురాజ్, సత్రం రామక్రిష్ణుడు, జేమ్స్, చంద్రకాంత్, షేక్షావలి, నాగముని, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# వరబసవేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం



దీపాలను వెలగించిన దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందకు కిలో మీటర్ దూరంలో కోగిలతోట రస్తాలో ఉన్న వరబసవేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు కార్తీక మాసంలో భాగంగా దీపోత్సవ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం ప్రత్యేకంగా పూజలు చేసి ఆకుల పూజా,ఆలంకరణ,మహమంగళారతి పూజలను విశేషంగా నిర్వహించారు. ఆనంతరం భక్తులు దీపాలను వెలగించారు. దీపాల కాంతులతో దేవాలయం శోభిల్లింది. కార్యాక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి రాజీనామా

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం తోళ్లమడుగు గ్రామ పంచాయితీకి 2001లో జరిగిన ఎన్నికల్లో పోలీ చేసి సర్పంచ్‌గా గెలుపొందాను అప్పటి నుండి ఈ రోజు వరకు సర్పంచ్‌గా నా విధులు , బాధ్యతలు సక్రమముగా నిర్వహించాను. ప్రస్తుతము నా అనారోగ్య కారణాల రిత్యా ప్రజల అభీష్టం మేరకు నా విధులు నిర్వహించలేకపోతున్నాను కావున పైన తెలిపిన విషయాన్ని పరిశీలించి సర్పంచ్ బాధ్యతల నుండి నాకు సెలవు మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను. సర్పంచ్ పదవీ బాధ్యతలు మరియు ఆర్థిక లావాదేవీలు నిర్వహణ మొదలగు అన్ని బాధ్యతల నుంచి నాకు సెలవు మంజూరు చేసి వాటన్నింటిని వేరొకరికి అప్పగించాలని నా సమ్మతితో తమరికి విజ్ఞప్తి చేయుచున్నాను.



రాజీనామ పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ మొలక రాజారెడ్డి

# మత్స్యా కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

(మొదటిపేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఏపీ బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చంద్రశేఖర్, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి, సహాయ సంచాలకులు సంధ్యారాణి, సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటూ అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని అర్హులైన లబ్ధిదారులకు టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనాలు, ఫిష్ ఆంధ్ర యూనిట్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రతకు భరోసానివ్వడమే కాకుండా మత్స్య రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో పిఎంఎంఎస్‌వై పథకం ద్వారా సబ్సిడీ కింద రూ. 8.75లక్షల విలువ గల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మత్స్యశాఖ కింద వివిధ పథకాల ద్వారా 60శాతం సబ్సిడీతో అర్హులైన 15మంది లబ్ధిదారులకు 75వేల యూనిట్ విలువ గల టీవీఎస్ ఎక్సెల్ బైక్ తాళాలు అందజేశారు. అలాగే రూ. 50లక్షల యూనిట్ గల ఫిష్ ఆంధ్ర వాల్యూ యాడెడ్ యూనిట్ కింద రూ. 20లక్షల సబ్సిడీ మంజూరు చేస్తూ రామలక్ష్మమ్మ లబ్ధిదారులికి ప్రొసీడింగ్ పత్రాలు కలెక్టర్ అందజేశారు. జిల్లాలోని ఒక రిజర్వాయర్, 4 చెరువులలో మొత్తం రూ. 6,35,880విలువ గల చేపపిల్లలను విడుదల చేయుటకు మత్స్యకార సంఘాలకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మత్స్య అభివృద్ధి అధికారి పామన్న, విఎఫ్ఏలు, ఎంపీఈఏలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే

# జగనన్నతోనే సాధ్యం : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు యధావిధిగా అందాలన్న, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మండలంలోని జి.ఎర్రగుడి గ్రామంలో రూ. 83.80లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నగేష్‌యాదవ్, జడ్పీటీసీ పులికొండనాయక్, మాజీ జడ్పీటీసీ నారాయణ నాయక్‌లు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంఓల వైసీపీ నాయకులు టిఎండి.హుసేని, అట్లా గోపాల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, బసిరెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, వడ్డె వెంకటరాముడు, రఘు, దివాకర్, సత్తప్ప, రాంపురం సర్పంచ్ కమల్‌బాష, ఓబులేసు, గంగాధర్, గోవిందరాజులు, బద్రి, హుసేన్, రామునాయక్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు

# పరిష్కరించాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి అంగడిలోకేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తుగ్గలిలో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ లేఖ రాసిందన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సరెండర్ లీవులు, మెడికల్ రీయంబర్స్‌మెంట్, ఏపీజీఎల్ఐసీ క్లెయిమ్స్, పీఎఫ్ లోన్స్ తదితర ఆర్థిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు.

### 16 నెలలు గడుస్తున్నా చార్జ్ ఇవ్వని

# పంచాయతీరాజ్ అధికారి



డి.ఈ వెంకటరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)
సంబంధించిన రికార్డులు, శాఖా పరమైన సమాచారాన్ని ప్రస్తు ఏఈకి చార్జ్ ఇవ్వకపోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. డీఈగా పదోన్నతి పొంది 16 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రికార్డులను ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటని మండలంలో పనిచేసిన కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మండలంలో జరిగిన పంచాయితీరాజ్ పనులపై సమాచారం అడుగగా రికార్డుల చార్జ్ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రసుత్త ఏఈ వెంకటయ్యను సమాచారం అడుగగా తనవద్ద బదిలీ అయినప్పటినుంచే రికార్డులు ఉన్నాయని పాత పనులకు సంబంధించిన పనుల చార్జ్ ఇవ్వలేదని తెలిపారు. ఇదే విషయం డీఈ వెంకటరెడ్డిని అడుగగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. తమ శాఖకు సంబంధించిన రికార్డుల చార్జ్ బదిలీపై వచ్చిని అధికారికి ఇవ్వకపోవడంతో గతంలో మండలంలో చేపట్టిన పనుల బిల్లుల విషయంలో జాప్యం జరుగుతుందని కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. అయితే డీఈ వెంకట రెడ్డిని బదిలీ చేసి ఆయన స్థానంలో డీఈగా వర హరరావు ను జిల్లా అధికారులు నియమిం చారు. కొత్తగా వచ్చిన పంచాయితి రాజ్ డీఈ అయిన పాత రికార్డుల చార్జ్ ఇస్తారో లేదో వేచి చూడాలి మరి. దీనిపై జిల్లా అధికారులు పూర్తి సమాచారం తో తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, కాంట్రాక్టర్లు కోరు తున్నారు.



ప్రస్తుత ఏఈ వెంకటయ్య

# ప్రజానగర్ కాలనీలో కార్డెన్‌సెర్చ్

- నాటుసారాపై విస్తృతంగా దాడులు
- అనుమానస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు



నాటుసారా ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు సబ్‌డివిజన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి మంగళవారం తెల్లవారుజామున కర్నూలు డీఎస్పీ విజయశేఖర్ సమక్షంలో కర్నూలు తాలూకా సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో ప్రజానగర్ కాలనీలో కార్డన్‌సెర్చ్‌ఆపరేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా కర్నూలు పట్టణ డీఎస్పీ విజయశేఖర్, ట్రైనీ డీఎస్పీ భావనలు మాట్లాడుతూ నాటుసారా తయారీదారులపై నిరంతర నిఘా ఉంచుతామన్నారు. ఈ దాడులు ముమ్మరం చేస్తామన్నారు. నాటుసారా తయారీ, విక్రయ దారులు నాటుసారా జోలికి పోకూడదన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీమూకలు, అల్లరి మూకలను హెచ్చరించారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో దాడుల్లో ఇద్దరిని అరెస్టు సరైన ధృవపత్రాలు లేని 30ద్విచక్ర వాహనాలు, 20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 600లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో ట్రైనీ డీఎస్పీ భావన, కర్నూలు తాలూకా సీఐ శ్రీరామ్, దిశా పీఎస్ సీఐ కళా వెంకటరమణ, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, 6మంది ఎస్‌ఐలు, 50మంది పోలీసులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

**మిద్దూరు, మేజర్‌న్యూస్ః** మిద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి అండర్-14 బేస్‌బాల్ బాల బాలికల పోటీలు ముగిశాయి. 67రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ బేస్‌బాల్ పోటీలను బాలికల విభాగంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం, రెండవ స్థానం విజయనగరం, మూడవ స్థానం శ్రీకాకుళం, బాలుర విభాగంలో మొదటి స్థానం విశాఖపట్నం, రెండదవ స్థానం విజయనగరం, మూడవ స్థానంలో శ్రీకాకుళం, నాలుగవ స్థానంలో కర్నూలు జట్లు గెలుపొందాయి. అనంతరం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు ఓడినవారి పట్ల అవహేళన చేయకుండా సమానంగా స్వీకరించాలని అన్నారు. మిద్దూరు గ్రామంలో నలుమూలల నుండి ఇలా రాష్ట్రస్థాయి పోటీలు జరగడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఇక్కడ గెలుపొందిన జట్లు జాతీయ స్థాయిలో ఛత్తీస్‌ఘడ్‌లో పాల్గొంటారని అక్కడ గెలుపొంది జిల్లాలకు, గ్రామానికి మంచిపేరు తేవాలని ఎంపీపి మల్లు వెంకటేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపి మండల కన్వీన ర్ తువ్వా లోకేశ్వర రెడ్డి, సహకార సొసైటి చైర్మన్ తులసిరెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శివకుమార్, చెన్నకేశవ స్కూల్ కరస్పాండెంట్ శివకిరణ్, అబ్జర్వ్ జయరావు, ఎంఈఓ శ్రీనాథ్, పిఈటీలు ప్రసాద్, హరికుమార్, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



గెలుపొందిన కర్నూలు జిల్లా బాలికల జట్టు

# వైసీపీ నాయకుల్లో వణుకుపుడుతోంది



మాట్లాడుతున్న జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రభాకర్నాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలు ప్రస్తుతం అధికార మార్పును కోరుకుంటున్నారు. చంద్రబాబునాయుడుపూర్తి స్థాయిలో బెయిల్ రావడంతో వైసీపీలో వణుకు పుడ0తొందని వారి ఇక ఆ పార్టీకి చమర గీత ం తప్పదని టీడీపీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ నాయుడుఅన్నారు. మంగళవారం మాట్లాడుతూ ఒక్క చాన్స్ అని ఏపీ ప్రజలకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రాక్షస పాలనను చూసి విసుగుచెందారని అన్నారు. ఇక చంద్రబాబు సభలకు సమావేశలాకు ఎలాంటి ఇబ్బంది లేక పోవడంతో కార్యకర్తలు రెంటిం చిన ఉత్సాహంతో ఉన్నారని సభలకు జనం వేలాది మంది స్వచ్ఛంగా రావడం ఖాయమని ఆయన అన్నారు. పోలీసులను,లాయర్లులను,పేటిఎం బ్యాచ్ను రెచ్చగొట్టి చంద్రబాబ పే తప్పుడు కేసు పెట్టారని అది కోర్టులో కాస్తా నీరు గారి పోయిందన్నారు.వచ్చేఎన్నికల్లోరాష్ట్రంలో పసుపుజెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నలరాయుడు, దరగలమాబు, కౌలుట్లయ్యనాయుడు పాల్గొన్నారు. చివరికి న్యాయమే గెలిచింది.మాజీ సీఎం చంద్రబాబునాయుడిపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులపై చివరికు న్యాయమే గెలిచిందని పూర్తి స్థాయి బెయిల్ కోర్టు మంజూరు చేసిందని గోనెగండ్ల టీడీపీ నాయకులు బేతాలబడేసా, నూరహమ్మద్, రంగస్వామి నాయుడు, రామాంజినేయులు, శ్రీధర్నాయుడు, కృష్ణమనాయుడు అన్నారు. వారు మంగళవారం మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్లో అవినీతి జరిగిందని దీనికి బాధ్యున్ని చంద్రబాబును చేస్తు జగన్ ప్రభుతం కేసు నమోదు చేసింది. అయితే హైకోర్టు కూడా ఇది కుట్రఅని ఇందులో చంద్రబాబు హస్తం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు ఇప్పటివరకు లేవని తెల్చిచెప్పిదన్నారు. ఈ తీర్పు ప్రభుత్వంకు సీఐడీకి చెప్పుపెట్టు లాంటిదని వారన్నారు. ఇసుక, భూదోపిడి, మైనింగ్ మాఫియా, చేస్తున్న వైసీపీ నాయకులు పై కేసు కట్టే దమ్ము సీఐడీకి ఉందాఅని వారు ప్రశ్నించారు.

# దెబ్బతిన్న మిరప పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మిరప పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామానికి చెందిన రామదాసు అనే రైతు తన మిరప పంటలో ట్యాగ్ క్విక్ అనే కలుపు మందు పిచికారి చేయడం వలన మిరప పంటలో నష్టం జరిగి పంటల వ్యవసాయ అధికారి కె. సునీతను సంప్రదించగా రైతు అభ్యర్థన మేరకు హార్టికల్చర్ శాస్త్రవేత్త సి. వెంకటరమణ మరియు కోవెలకుంట్ల ఎ.డి.ఎ ఎం. సుధాకర్ , మండల వ్యవసాయ అధికారి కె. సునీత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎన్. నరేష్ కుమార్ రెడ్డిలు వ్యవసాయ అధికారి కె. సునీత ఆధ్వర్యంలో మిరప పంట పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ శాస్త్రవేత్త సి. వెంకట రమణ మాట్లాడుతూ పది చోట్ల మొక్కలు మరియు మట్టి నమూనాలను సేకరించడం జరిగిందని సేకరించిన మొక్కలను మట్టిని ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని ల్యాబ్‌కు పంపించిన తరువాత మిరప పంట చనిపోవడానికి గల కారణాలను పదిరోజుల్లోపు రైతులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.హార్టికల్చర్ శాస్త్రవేత్త (లాంఫాం గుంటూరు) సి. వెంకటరమణ , ఎ.డి.ఎ ఎన్. సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కె. సునీత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. నరేష్ కుమార్ రెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఎ. ప్రవీన్, ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ వైసీపీ నాయకులు గొట్లూరు రామకృష్ణారెడ్డి మృతి

**సంతాపం వ్యక్తం చేసిన మాజీ శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని**



నివాళులు అర్పిస్తున్న మాజీ వి ప్ దంపతులు,ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సీనియర్ వైసీపీ నాయకులు గొట్లూరు రామకృష్ణారెడ్డి మంగళవారం అనారోగ్యంతో మరణించారు.గొట్లూరు రామకృష్ణారెడ్డి కుటుంబంగంగుల కుటుంబానికిఎనలేని సేవలు అందించారు.రాజకీయంగా వారికి చేదోడువాదోడుగా ఉన్నారు. గొట్లూరు రామకృష్ణారెడ్డి భౌతిక కాయాన్ని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర జలవనుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి గంగుల ఇందిరమ్మ దంపతులు, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల నాని లు సందర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులైన కౌన్సి లర్ గొట్లూరు సుధాకర్ రెడ్డిని, రఘులను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి కుమారుడు గంగుల ఫణి కృష్ణారెడ్డి రామకృష్ణారెడ్డి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# కేసీ కెనాల్‌లో యువకుడు గల్లంతు



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బంగారుపేటకు చెందిన శివకుమార్ అనే యువకుడు కేసీ కెనాల్‌లో ఈతకు వెళ్లి గల్లంతు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బంగారుపేటకు చెందిన హరిబాబు కుమారుడు శివకుమార్ మధ్యాహ్నం 3గంటలకు వినాయక ఘాట్ వద్ద ఉన్న వెనుక మెట్ల వద్ద స్నేహితలతో కలిసి ఈతకు వెళ్లాడు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో నీళ్లలో కొట్టుకపోయాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మురళీధర్‌రెడ్డి గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో బుధవారం గాలింపు చర్యలు తీసుకుంటామని, తండ్రి హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులకు సహాయం అందించిన మంత్రి



అంబులెన్స్కు ఫోన్ చేస్తున్న కార్మిక మంత్రి గుమ్మనూరు జయరాం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలబారిన పడి రక్తపు మడుగులో సహాయం కోసం ఎదురు చుస్తున్న వ్యక్తికి దెబ్బలు తగిని వారికి రాష్ట్ర మంత్రి కార్మిక మంత్రి గుమ్మనూరు జయరామ్ సహాయం అందించి అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించిమానవత్వం చాటుకున్నారు. గోనెగండ్ల మండలం పుట్టపాశం గ్రామానికి చెందిన ముక్తార్ ఆయన కుటుంబసభ్యులు మంగళవారం మద్యాహ్నం కర్నూలు నుంచి ఆటోలో కోడుమూరుకు బయలుదేరారు. అయితే ప్రమాదవశాత్తు ఆటో కొత్తూరు సమీపంలో బోల్తా పడింది. దీంతో ముక్తారు తీవ్రగాయాలు కాగా మరికొంతమందికి గాయాలయ్యాయి. అదే సమయంలో మంత్రి గుమ్మనూరు హైదరాబాద్కు వెలుతున్నారు. ఈ సంఘ టనను చూసి తన వాహనం దిగి 108 కు ఫోన్ చేసి అంబులెన్సో వారిని ఆసుపత్రికి తరలించేలా సహాయం చేశారు.

# వెల్దుర్తి రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్‌గా కేపి.ఆచారి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రంలోని వెల్దుర్తి రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా కేపి.ఆచారిని ఎన్నుకు న్నట్లు మంగళవారం రెడ్‌క్రాస్ సెక్రటరీ జై.రఘునాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కేజి.గోవిం దరెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సమాజ సేవ చేయడం ఎంతో పుణ్యమని, ఎదుటి వారికి అండగా నిలవడం దేవుడిచ్చిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శివరాముడు, వైస్ చైర్మన్ కేవి.రమణఆచారి, ట్రెజరర్ జి.పరమేష్, సభ్యులు ఎంకె.శ్రీనివాస్,ఎంసి శ్రీనివాసులు, పి.చక్రపాణిరెడ్డి, బి.చంద్రశేఖర్, ఎన్.మల్లికార్జుననాయుడు, కె.సుంకన్న, కె.రాజసుగుణాకర్, బి.రమణాచలం, కె.శివకుమార్‌లు పాల్గొన్నారు.




చైర్మన్‌గా ఎంపికైన కేపి.ఆచారికి అభినందనలు తెలుపుతున్న సభ్యులు

# ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్.బి.ఎస్.కె డాక్టర్ కాంతారావు తెలిపారు. మంగళవారంనాడు అప్పలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎం.ఎల్.హెచ్.పికి సంబంధించిన యాప్‌ను తనిఖీ చేసి వారికి తగిన సలహాలను, సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా పిల్లలో రక్తహీనత , దీర్ఘకాలిక వ్యాధులు మొదలైన వాటి గురించి వాటిని పరీక్షించి తెలుసుకొని ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ భీమా రూ.10 వేలు అందజేత



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధి లోని తుమ్మలూరు గ్రామంలో తెలుగు రామకృష్ణ అనే వ్యక్తి హార్ట్ ఎటాక్‌తో మరణించగా అతని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా10వేలరూపాయలు గ్రామ సర్పంచ్ వనమాల ప్రసాద్ రావు పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి వాలంటరీలో అతని భార్యకు భీమ సొమ్మును అందించారు.

# పెన్ డౌన్ చేసిన దస్తావేజు లేఖరులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మంగళవారం దస్తావేజు లేఖరులు పెన్డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సేమ్ టు 2.0 ద్వారా ప్రజలకు నష్టం కలుగుతుందని మరియు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్స్‌కు జీవనోపాధి పోయే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పై తాము నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈనెల 20 నుండి 25 వరకు పెన్డౌన్ చేస్తున్నామని ఎందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు ఎస్.మహబూబ్ బాషా, సంజీవ నాయుడు, లూకయ్య ,రామ సుబ్బయ్య, జి. మహబూబ్ బాషా, ముస్తాక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న దస్తావేజు లేఖరులు

# రైతుల కళ్ళలో ఆనందం నింపిన మంత్రి బుగ్గనకు కృతజ్ఞతలు

**కొచ్చెర్వు గ్రామ రైతన్నలు**

**డోన్, మేజర్‌న్యూస్ః** మండలంలోని 36 చెరువులకు నీటిని నింపే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కొచ్చెర్వు గ్రామ చెరువుకు నీటిని విడుదల చేయడం జరిగింది. దీంతో గ్రామ రైతన్నల ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నీరు విడుదల చేసే క్రమంలో పైప్ దగ్గర రైతులు నీటిలో మునిగి వారిఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు చెప్పిన విధంగానే నేడు మండలంలోని 36 చెరువులకు నీటితో నింపి రైతన్నల కళ్ళలో ఆనందరం చూడటం ఎంతో సంతోషకరంగా ఉందని, ఈ కార్యానికి ఎంతో సహకరించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రుణం ఎన్నటికీ తీర్చుకోలేమని, డోన్ నియోజకవర్గంలో ప్రతి రైతు బుగ్గనకు అండగా నిలుస్తామని, 2024 ఎన్నికలలో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కొచ్చెర్వు గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. చెరువుకు నీరు విడుదల సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ వైకాపా నాయకులు గంగమ్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతన్నలు, వైకాపా నాయకులు, గ్రామ సర్పంచ్ మంజుల, ఎంపిటిసి లక్ష్మినారాయణ, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పేరన్న, రమణయ్యశెట్టి, బీరప్ప, నాగేశ్వరరావు, కెపి.రాజు, పాపన్న, చింతలపేట సర్పంచ్ సూర్యనారాయణ, గంగాధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మద్దిలేటి, గోసానిపల్లె మాధవస్వామి, మదుసూదన్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆనందం వ్యక్తం చేస్తున్న కొచ్చెర్వు రైతన్నలు, వైకాపా నాయకులు

# కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి

**– పీడీఎస్‌యూ డిమాండ్**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఖండ, మహేంద్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జి.సృజనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు ఉంటే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం మాత్రం విద్యార్థులను ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని వేధింపులకు గురిచేస్తుండటం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి వలసల బాధిత విద్యార్థుల అన్నిరకాల ఫీజులను ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శేఖర్, వినయ్, సోని, సిద్ధు, శ్రీను పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న కావాలని చాగలమర్రి మండలాధ్యక్షుడు వీరభద్రుడు, జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబులాల్, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని డివని పెంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు . సంక్షేమ పథకాల ద్వారా గ్రామపంచాయతీ పరిధిలోప్రజలకు అందించిన ఆర్థిక సహాయ జాబితాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వీరు మాట్లాడుతూపేద,బడుగు బలహీన రైతుల అక్కా చెల్లెమ్మలను పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు . భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలోనే అమలు చేయడం ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు.నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



మహబూబ్‌దోలా, తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపిటిసి శంకరీ బాయ్, మండలఏఈ కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉప్పలపాటి రవి, సాగునీటి సంఘ అధ్యక్షుడు శేష రమేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మాజీ సాగునీటి సంఘ అధ్యక్షుడు శ్రీధర్ , తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, వైసిపి నాయకులు సుబ్బయ్య, వీరయ్య, ముల్లా ఖాదర్బాషా, అబ్దుల్లా సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ అన్నారు మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆర్థర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద మధ్యతరగతి కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి అండగా నిలబడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ వర్జినియ, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, ఎంఈఓ బాలాజీ నాయక్ , ఎంపీటీసీ బషీర్ అహ్మద్,వేంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ కోఆప్షన్ నెంబర్ ముర్తుజావలి నాయకులు ముడియాల రమణారెడ్డి, మధుసూదన్, మురహరిరాజన్న,ఉపేంద్ర, భీమ శేఖర్ ఇస్కాల సర్పంచ్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనతో పేద ప్రజల్లో వెలుగులు

**– మళ్లీ జగన్‌ను సీఎం చేసి రుణం తీర్చుకోవాలి**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ః** మిడ్తూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలని పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వంలో నిరాశ నిస్పృహలతో నెట్టారుస్తున్న పేద ప్రజలకు జగన్ తన జనరంజక పాలనతో వెలుగులు నింపారని చంద్రబాబు పదే పదే అభివృద్ధి చేస్తాడని చెప్పేవారని జగన్ అలా కాకుండా తన సంక్షేమ పథకాలతో మాట తప్పకుండా మడమ తిప్పకుండా తన తండ్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తనదైన ముద్రతొ పాలనను చేపట్టారని వారన్నారు. జగన్ సిద్ధాంతాలు ఆంధ్రులకు నవరత్నాలు అని నవరత్నాలలో భాగంగా అమ్మ ఒడి, రైతు భరోసా, పించన్ల కానుక, పేదలందరికీ ఇళ్లు, దాదాపుగా మానిఫెస్టోలో 90శాతం పూర్తిచేసిన ఘనత జగన్‌దేనని పథకాలను ఇంటింటికి వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలో సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ మెరుగైన పాలన ద్వారా ఇంటివద్దకే సేవలు అందించడం సంక్షేమంలో అవినీతికి తావు లేకుండా చేసిన ఘనత జగన్‌దేనని జడ్‌పిటిసి యుగంధర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లు వెంకటేశ్వరమ్మ, సహకార సొసైటి చైర్మన్ నాగతులసి రెడ్డి, ఐటీవివ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, వైసీపి సీనియర్ నాయకుడు బన్నూరు నాగిరెడ్డి, మల్లేశ్వర రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మౌలా, సర్పంచ్ జయలక్ష్మమ్మ, ఈఓఆర్‌డి ఫక్రుద్దీన్, తదితర వైసీపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటికి వెళ్లి పథకాలు వివరిస్తున్న వైసీపి నాయకులు

# నిరుద్యోగ యువతి కోసం 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు

**_ టీడీపీ మాజీ ఇంచార్జ్ కృష్ణమ్మ**

**ఆదోని రూర ల్, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతి కోసం 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆదోని పట్టణంలోని ఇందిరానగర్‌లో బాబు ష్యూరిటీ కార్యక్ర మంలోభాగంగా, ఆమె మాట్లాడుతూ, ప్రజల వద్దకు వెళ్ళి టీడీపీ సూపర్ సిక్స్ మెనూఫెస్టో ను ప్రజలకు వివరించారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు అనేక విధాలుగా మంచి జరుగుతుందన్నా రు. తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.15వేలు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈకార్యక్రమం లో మాజీ ఎంపిపి మురళీ, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గుడిసె రామకృష్ణ, సాధిక్ వలి, సంతేకూడ్లూరు రాఘవరెడ్డి, బాబురావు, లక్ష్మీకాంత్‌రెడ్డి, చిరంజీవి, సురేష్, బాలరాజు, శాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసంక్షేమమే టిడిపి లక్ష్యం..

**మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్**



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డు నందు బాబు ష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు కరపత్రాల రూపంలో అందించి టిడిపి ప్రవేశపెట్టబోయే పథకాలు, సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు


కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు గుంప్ర మాన్‌దిన్నె ,బత్తలూరుగ్రామానికిచెందిన రైతులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సాగునీరు అందరంలేదని సహాయం చేయాలని 10 రోజులక్రితం మాజీ మంత్రి భూమా అఖిలప్రియను కలిసి రైతులు విన్నవించుకోవడం జరిగింది. రైతుల విజ్ఞప్తి మేరకు భూమా అఖిలప్రియ కేసీ కెనాల్ పరిధిలోని బత్తలూరు ఛానల్‌ను సందర్శించి ఉన్నతాధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా చేశారు. సాగునీరు వచ్చేలా సహాయం చేసి ఎండిపోతున్న తమ పంటలను కాపాడిన భూమా అఖిలప్రియను మంగళవారం ఆమె స్వగృహంలో కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 ను రద్దుచేసి పాత పద్ధతిలోని రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టి ఎమ్మిగనూరు సబ్ రిజిస్టర్‌కు వినత పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైమ్ 2.0అసలైన రిజిస్ట్రేషన్ పత్రాలురావు అన్నారు. కొత్త విధానం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విధానం వల్ల ఎన్నో ఏళ్లగా జీవిస్తు న్న దస్తావేజు లేఖరులు రోడ్డున పడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖ రులు భీమిరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ ప్రసాద్, విజయ్ ప్రసాద్, చాంద్ పీరా, రవికు మార్, రంగస్వామి, మల్లి, నరేంద్ర, సోమేశ్, రవిరెడ్డి, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.


సబ్ రిజిస్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దస్తావేజులు

# 24న ఉమ్మడి కర్నూలు జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24వతేదీన శుక్రవారం కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసెఫ్ లక్ష్మయ్య, జాకీర్‌హుసేన్, కుబేర్ నాయుడు, ఏపీ రెడ్డి తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా శరీర బరువు 75కేజీల లోపు ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు నవంబర్ 29వతేదీ నుంచి డిసెంబర్ 1వతేదీ వరకు గోనెండ్లలో జరిగే 70వ ఆంధ్ర స్టేట్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9989643383, 9966998818 నెంబర్లు సంప్రదించాలన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

**– దిశా పోలీసుస్టేషన్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని దిశా పోలీసుస్టేషన్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు అనవసరమైన లింక్‌లను క్లిక్ చేసేత అనర్థాలు, నష్టాలు జరుగుతాయన్నారు. ఓటీపీలు వస్తే ఎవరికి చెప్పవద్దన్నారు. తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దన్నారు. అనంతరం మహిళలపై జరిగే నేరాలు, ఈవ్‌టీజింగ్, మహిళా చట్టాలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చసిన దిశా యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు దిశా పోలీసుస్టేషన్ సీఐ కళా వెంకటరమణ, జిల్లా స్పోర్ట్స్ సీఈవో రమణ, కళాశాల అకాడమిక డీన్ శౌరీలురెడ్డి, ప్రిన్సిపాల్ శాంత, సత్యనారణ, ఆశాపర్వీన్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దిశా డీఎస్పీ సుధాకర్‌రెడ్డి

# 1వ వార్డులో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని 1వ వార్డు 83వ బూతు నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ ముస్లీం మైనార్టీ అద్యక్షులు రాయలసీమ సలాం, వెల్డర్ జాకీర్ పాల్గొన్నారు.



# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి వి.రంగారెడ్డి**
**– ముగిసిన అండర్–17 రగ్బీ ఛాంపియన్‌షిప్**
**– విజేతలుగా కర్నూలు, అనంతపురం జట్లు**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించినప్పుడే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి సూచించారు. నగర శివారులోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో గత రెండురోజులుగా జరుగుతున్న అండర్–17 ఎస్‌జీఎఫ్ రగ్బీ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృఢత్వంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఆటలతో ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలను ప్రతిరోజు కొంద సమయం వెచ్చించి సాధన చేయాలని సూచించారు. రగ్బీ రాష్ట్ర పరిశీలకులు నాగలింగేశ్వర రావు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదరిశ లక్ష్మయ్య క్రీడాకారులకు మంచి భోజనం, వసతి కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అండర్–17 బాలుర విభాగంలో కర్నూలు జిల్లా జట్టు నెల్లూరు జట్టుపై 17–19 తేడాతో గెలిచింది. బాలికల విభాగంలో అనంతపురం జట్టు నెల్లూరు జట్టుపై 5–0 తేడాలో విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విజయకుమార్, సుబ్బారెడ్డి, ఎంఎండి.బాష, అస్లాం, గంగాధర్, మాలిక్, సిరాజ్, రాజశేఖర్, శ్రీనివాసులు, పద్మావతి, దూర్తి, రసూల్‌బీ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# పాఠశాల అభివృద్ధిపై గ్రామసభ..


చిన్నతుంబళం పాఠశాల సమస్యలపై మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలోని ఎంపిపి,జడ్పీ పాఠశాల అభివృద్ధిపై మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ రాలు. విద్యాకమీటి చైర్మన్ల. అయాపాఠశాల ప్రదానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలకు తాగునీటి సౌకర్యం. విద్యుత్, కిటికీలు సక్రమంగా లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్న మన్నారు. అలాగే మహిళా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు లేక అనేక అవస్థలకు గురవుతున్నాట్లు చెప్పారు. అదే విధంగా వీటి మరమ్మ తులకుగాను ప్రభుత్వం రూ2 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని.అయితే ఇందులో కేవలం 50శాతం మాత్రం ఖర్చు చేయ వలసి ఉంటుందన్నారు. అలాగే ముఖ్యమైన సమస్య పాఠశాలకు ప్రహరీ గోడలు లేకపోవడంతో మధ్యాహ్నం భోజనం సమయంలోకుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని అందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని ఇటీవల ప్రజాప్రతినిధులు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఒక్కరూ పట్టించుకోవడంలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు. గ్రామ సర్పంచి. విద్యకమిటీచైర్మన్ చైర్మన్ గ్రామపెద్దలు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సమావేశంలో గ్రామ పెద్దలు వీరేష్ గౌడు. మాలశివ. విద్యకమిటీచైర్మన్. ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్ధికే ప్రాధాన్యత

**యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం**

**ఫిష్ ఆంధ్రా రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమాభివృద్ధికే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని, అదే విధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల కేంద్రం సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి సమీపాన ఫిష్ ఆంధ్ర రెస్టారెంట్‌ను, వెండింగ్ వెహికల్‌ను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కర్నూలు జిల్లా కలెక్టర్ సృజనల చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ పిఎంఎంఎస్‌వై పథకం కింద 60శాతం సబ్సిడితో రూ.20లక్షల విలువగల ఫిష్ ఆంధ్ర సూపర్ రెస్టారెంట్, 40శాతం సిబ్సిడితో రూ.20లక్షల విలువ కలిగిన ఫోర్‌వీలర్ వెండింగ్ ఐచర్ వెహికల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చేపలు, రొయ్యల వినియోగం పెంచడం, మత్స్య పరిశ్రమను పోత్సహించడం, నాణ్యమైన చేపలతో ప్రజారోగ్యాన్ని పెంచడం, నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పథకం చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్యామల, జిల్లా వ్యవసాయ సలహ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, తహాశిల్దార్ శివరాముడు, జడ్పిటిసి సుంకన్న, సర్పంచ్ శైలజ, మాజీ జడ్పిటిసి, సచివాలయాలు, గృహసారధుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, రెవెన్యు ఇన్స్‌పెక్టర్ మస్తాన్, సర్వరాజపురం వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఫిష్ ఆంధ్ర నిర్వహకులు, వెహికల్‌కు సంబంధించిన లబ్దిదారుడు నరసాపురం శీలం వెంకట కృష్ణారెడ్డి, వెల్దుర్తిమండల వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫిష్ ఆంధ్ర రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, నాయకులు

# హిందువులంతా ఏకం కావాలి

**– సచ్చిదానంద సరస్వతిమహాస్వాములు**

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** హిందువులంతా ఏకం కావాలని సచ్చిదానంద సరస్వతి మహాస్వాములు అన్నారు. మంగళవారం నగరంలో సమరసత సేవా సమితి హిందూమ త సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై న ఆయన మాట్లాడుతూ హిందూ అంటే వేదాలు, ఉపనిషత్తులు, స్మృతు లు, పురాణాలు అన్నారు. వీరిలో ఏ దేవుని కొలిచేవారు హిందువులుగా వర్ణించబడతారన్నారు. హిందువు అనేది మతం కాదని సంస్కృతి, సంప్ర దాయాలు అన్నారు. హిందూమతంలో కులాల చిచ్చు ఉందని, కులం వృత్తిని బట్టి ఏర్పడిందని,మనం ఆ కులాల వెంపర్లాట నుంచి బయటకు వస్తే మనుషులంతా ఒకటేనని ఎప్పుడైతే తెలుస్తోందో అప్పుడే హిందువులు చాలా గట్టి పడతారన్నారు. ఈ విషయాన్ని హిందువులం తా గమనించి ఏకం కావాలన్నారు. ఆయా ధార్మిక సంఘాల నాయకు లు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్ రెడ్డి, సూర్యనారా యణస్వామి ఆలయ చైర్మన్ శివరామక్రిష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సచ్చిదానంద సరస్వతి

సూర్య
బుధవారం | 22 నవంబర్ 2023

## ఉలిందకొండ మత్స్యసహకార సంఘం ఎన్నిక


నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలోని ఉలిందకొండ మత్స్య సహకార సంఘానికి మంగళవారం ఎన్నికల అధికారి మల్లికార్జున ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మత్స్య సహకార సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం నూతన అధ్యక్షుడిగా బెస్త శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997 నుంచి తాను చేసిన సేవలకు గుర్తింపు ఆరుసార్లు ఎటువంటి పోటీ లేకుండా నా నమ్మకంతో ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మత్స్య సహకారం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్య కారుల సంఘం ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ బెస్త నాగశేషులు, కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షుడు మదన్‌గోపాల్, గ్యాస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 25న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఈ నెల 25వతేదీన నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ భార్గవతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని సుంకేసుల రోడ్డులోని ఎస్‌బీఐ కాలనీలో ఉన్న కొత్త కౌన్సిల్ హాల్ నందు మేయర్ బి.వై.రామయ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులతోపాటు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లు పాల్గొనాలని కోరారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**- జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య**


పరిశీలిస్తున్న డాక్టర్ రామగిడ్డయ్య

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య అన్నారు. మంగళవారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కె.మార్కాపురం హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను, ఎన్టీఆర్ కాలనీ యూపీహెచ్‌సీ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్‌ను పరిశీలించారు. అన్ని కార్యక్రమాలు 100శాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అవసరమైన ప్రమాణాలు కలిగిన వైద్యం అందించాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది, ఆశా, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్‌ను నిలదీసిన బాధితులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నడిమిగేరికి చెందిన కొందరు మహిళలు మంగళవారం డాక్యుమెంట్ రైటర్‌ను నిలదీసిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నడిమిగేరిలోని 450-1 సర్వే నెంబర్‌లో దాదాపు 10 గృహాలను పలువురు 2016-2019 సంవత్సరాల మధ్య కాలంలో దుబాయి రఫీ నుంచి కొన్నారు. ఒక్కొక్క ఇంటిని రూ.6.50లక్షల నుండి రూ.7.50లక్షల వరకు బాధితులు కొనుగోలు చేశారు. అయితే సదరు ఇళ్ళపై దుబాయ్ రఫీ ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.25లక్షలు వరకు రుణం తీసుకున్నాడు. రుణం సక్రమంగా చెల్లించని రఫీ కొద్ది రోజుల క్రితం ప్యాపిలి నుంచి పరారైయ్యాడు. దీంతో రుణం ఇచ్చిన ఫైనాన్స్ సంస్థ రికవరీ కోసం కోర్టును ఆశ్రయించింది. మార్టిగేజ్‌లో ఉన్న ఆస్తిని రికవరీ కింద ఫైనాన్స్ సంస్థకు స్వాదీనపర్చాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు కోర్టు నుంచి వచ్చిన న్యాయవాది రెండు రోజుల క్రితం బాధితులకు నోటీసులు ఇచ్చారు. 15 రోజుల్లో ఇళ్ళు ఖాళీ చేయాలనీ లేనిపక్షంలో తామే ఖాళీ చేయించాల్సి వస్తుందని న్యాయవాది చెప్పాడు. కాగా తాము కొన్న ఇళ్ళపై మర్టిగేజి ఉందని తెలిసి కూడా డాక్యుమెంట్ రైటర్ బిసి.విజయ్‌కుమార్, దుబాయ్ రఫీతో కుమ్మక్కై తమను మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారు డాక్యుమెంట్ రైటర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ రైటర్‌ను గుడ్డిగా నమ్మినందునే తాము మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌కు ముందు ఈసి తీసుకోవాలని, లింక్ డాక్యుమెంట్స్ కూడా తీసుకోవాలన్న విషయాలు తమకు తెలియదని బాదితులు తెలిపారు. రుణం తీసుకున్న వ్యక్తి పరారైతే లక్షలు పెట్టి కొన్న ఇళ్ళు కూడా పోగొట్టుకొని తాము రోడ్డున పడాల్సివచ్చిందని బాదిత మహిళలు కన్నీటిపర్యంతం అయ్యారు. కావున ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని బాదితులు కోరారు.

## పరిశోధన విశ్లేషణాత్మకంగా.. సృజనాత్మకంగా ఉండాలి

**- పరిశోధన పత్రాల ప్రచురణలో మెళకువలపై అవగాహన**

**- ప్రొఫెసర్ కె ఎస్ గుప్తా**


ప్రొఫెసర్ కెఎస్ గుప్తాను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పరిశోధనా పత్రాల ప్రచురణలో మెళకువలు అనే అంశంపై పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా అధ్యాపక బృందానికి అవగాహన ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కె ఎస్ గుప్తా మాట్లాడుతూ అధ్యాపకులు ఒక పరిశోధన పత్రాన్ని ఏ విధంగా రాయాలి దానికి సంబంధించిన డేటా ఏ విధంగా సమకూర్చుకోవాలి అనే విషయాలపై అవగాహన సాధించాలని అప్పుడే ఒక పరిశోధన పత్రం సృజనాత్మకంగాను, విశ్లేషణాత్మకంగాను, గుణాత్మకంగాను తయారు చేయవచ్చన్నారు. అంతేగాక అధ్యాపకుల ఎంచుకొనే అంశం అతని ఆసక్తిని తెలియజేస్తుందని అప్పుడే అధ్యాపకులు అతని పరిశోధనా పత్రాన్ని సమగ్రంగా రాయలగలరని తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండదలుచుకున్న వారు తప్పక పరిశోధనాల వైపు దృష్టి సారించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో పాటు అధ్యాపకుల వృద్ధిని కోరుకొనే కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అభినందనీయులన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో అధ్యాపకులకు ఎన్నో విశ్లేషణాత్మక విషయాలను సమగ్రంగా పరిశీలించిన తరువాత వారి పరిశోధన పత్రాలా ప్రచురణవిషయంలో ముందుకు సాగాలన్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ పరిశోధన పత్రాల అవగాహన తమకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, మెళకువలతో ముందుకు సాగాలి, ఒక పరిశోధనా పత్ర ప్రచురణ విషయంలో ఎటువంటి విషయాలపై పట్టు సాధించాలనే విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం గుప్తాను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

## డిసెంబర్ 3న కురువల కార్తీక వనభోజనం


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న కురువల కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా గౌరవ అధ్యక్షుడు కిష్టన్న, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, ఎంకె.రంగస్వామి, జిల్లా అసోసియేషట్ అధ్యక్షుడు గుడిసెల శివన్నలు తెలిపారు. మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కురువ సంఘం ఆధ్వర్యంలో గత 20ఏళ్లుగా కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 3న పెద్దపాడులోని భీరలింగేశ్వరస్వామి గుడి ఆవరణలో వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి కమిటీ సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు, కురువ సోదరులు కుటుంబ సమేతంగా హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం వనభోజనాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ధనుంజయ, నాగన్న, తిరుపాల్, దేవేంద్ర, తవుడు శ్రీనివాసులు, రామక్రిష్ణ, రాజు, శ్రీరాములు, నాగయ్య, పుల్లన్న, హరిదాసు, దివాకర్, చిన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రాణాల మీదకొస్తున్న హైటెన్షన్ వైర్లు

★ ఫోటోగ్రాఫర్‌కు తప్పిన పెనుప్రమాదం
★ ఒళ్లంతా గాయాలు.. పరిస్థితి ఆందోళన



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఆదోని - కర్నూలు బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న హైటెన్షన్ వైర్లు ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి.. నాలుగు లైన్ల రోడ్డు కావడంతో అంతస్తుల మేడల్లో నివాసం ఉన్న ఇళ్లను ఆనుకొని వెళ్లున్న ఈ వైర్లుతో ఇబ్బందులు తలెత్తున్నాయి.. మంగళవారం మద్యాన్నం అందరూ చూస్తుండగానే కుమారస్వామి అనే పోటో గ్రాఫర్ తన స్టుడియో లోకి ఓఇనుప పైపు తీసుకెళ్లే సమయంలో ఆపైపు హైటెన్షన్ వైర్లకు తాకింది అంతే కుమారస్వామి మంటల్లో ఉండగా నాలుగులైన్ల రోడ్డు పక్కన పిడుగుపడ్డ శబ్దం వచ్చింది .. ఇదంతా గమనించేలోపు కుమారస్వామి విద్యుదాఘాతానికి లోనైనట్టు గమనించిన వారు హుటాహుటిన మొదటి అంతస్తుకు వెళ్లి మంటలు ఆర్పారు.. విషయం 108కు సమాచారం అందించారు.. కుమారస్వామిని 108 నందు ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. అయితే కుమారస్వామి ఆరోగ్యపరిస్థితిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. హౌటెన్షన్ వైర్లుతాకినా ప్రాణాలు అక్కడికి అక్కడే గాల్లో కలవాల్సింది కాని కుమారస్వామి అమ్మకడుపు చల్లగా ఉండి బతికి బయటపడ్డారు.. ఇంత హైటెన్షన్ వైర్లు ఉన్న చోట జిప్లస్2కి ఎలా అనుమతులు అందించారో అధికారులకే తెలియాలి.. ప్రమాదం జరిగినా కూడా స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం..

## రైతుల నుంచి అక్రమంగా
# వసూళ్లకు పాల్పడడం లేదు

**- ఏఓ శేషాద్రి వివరణ**


మాట్లాడుతున్న శేషాద్రి

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** రైతుల నుంచి వ్యవసాయ సిబ్బంది ఎవరూ బలవంతంగా చందాలు వసూలు చేయడం లేదని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శేషాద్రి అన్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖ సిబ్బందిపై వార్తా కథనాలు ప్రచురించే సమయంలో పూర్తి వివరణ తీసుకొని వార్తలను ప్రచురించాలని ఆయన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను కోరారు. మంగళవారం వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన ' రైతులతో మ్యాగజైన్ పేరుతో రూ.300 వసూలు' అనే కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు ఆయన మంగళవారం వివరణ ఇచ్చారు. గత రెండు సంవత్సరాల నుంచి డా.వైఎస్సార్ మ్యాగజైన్‌ను రైతులతో సంవత్సరం చందా కింద రూ.300 చొప్పున ప్రతిరైతు వారివారి గ్రామాల్లోల్లోని వీఏఏ, వీహెచ్‌ఏ, ఎంపీఈఓలకు చందాలు రూ.300 కట్టించాని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రతి ఆర్‌బీకేకి 15 నుంచి 20 మంది రైతులతో సంవత్సరం చందా కట్టించాల్సి ఉందన్నారు. కానీ రైతులు ఎవరూ ముందుకు రాకపోవడంతో రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది వారి సొంత డబ్బులు రూ.4500 వరకు చందాలు కట్టి రైతులకు మ్యాగజైన్‌లను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్-2023 మాసానికి సంబంధించి రెన్యూవల్, ఫ్రెష్ సబ్ స్క్రిప్షన్ చేయాలని పై అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఆ మేరకు ఆర్‌బీకే సిబ్బంది రైతులకు తెలియజేశారని, ఇందులో ఎవరూ అక్రమంగా వసూళ్లకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. బలవంతంగా ఎవరూ చందాను కట్టించడం లేదన్నారు. ఈ విషయాన్ని మీడియా మిత్రులు గమనించాలని కోరారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంపై వ్యవసాయ సిబ్బంది త్వరితగతిన నష్టపరిహార నివేదికలను ప్రభుత్వానికి అందించడం పట్ల ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వ్యవసాయ అధికారులు, సిబ్బందిని అభినందించారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# పంటలు చేతికివచ్చే వరకు సాగు నీరు అందించండి

## జిల్లా కలెక్టర్ సృజన కు విన్నవించిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**ఆలూరు, మేజర్ న్యూస్ :** దేవనకొండ మండలంలో హంద్రీనీవా కాలువ ఆధారంగా ఈ యేడాది రైతులు వేసుకున్న పంటలకు చివరి వరకు సాగు నీరు అందించాలని వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడులు కర్నూలు జిల్లా కలెక్టర్ సృజనను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఈ యేడాది వర్షాలు లేకపోవడంతో రైతులు తమ పంటలకు చేసుకున్న అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం హంద్రీనీవా నీటిపై ఆధారపడి చాలా మంది రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారు. అయితే హంద్రీనీవా ద్వారా నీరు నిలిపివేస్తామని అధికారులు చెప్పడం ద్వారా రైతులు ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి రైతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వారి పంటలు పూర్తి దిగుబడి వచ్చే వరకు హంద్రీనీవా నీటిని విడుదల చేయాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి రైతులకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు తెలిపారు.



జిల్లా కలెక్టర్ సృజన ను కలిసిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు

# ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఆర్థర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థర్

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. మంగళవారం మండలంలోని గుమ్మడాపురం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంను గ్రామ సర్పంచ్ విజయకుమార్‌అధ్యక్షతన నిర్వహించారు. సచివాలయం ఆవరణంలో సంక్షేమ పథకాల వివరాలను ప్రారంభించారు. అనంతరం వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ మారు మూల గుమ్మడాపురం పంచాయితికి ప్రభుత్వం దాదాపు రూ.20కోట్లను అర్హులైన లబ్దిదారులకు ఇప్పటివరకు జమచేసిందన్నారు. వైయస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు. గత ప్రభుత్వాల కంటే భిన్నంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉండి లంచాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలను గ్రామ వాలంటీర్ల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లోను వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. అందుకోసం ప్రతిఒక్కరు వైయస్ జగన్‌కు తోడుగా నిలవాలన్నారు. కరోనా లాంటి కష్టకాలంలోను రాష్ట్ర ప్రజలను అన్నివిధాలా ఆదుకున్నట్లు తెలిపారు. నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, జడ్‌పిటిసి తోముల సుధాకర్‌రెడ్డి, వైసీపి మండల నాయకుడు సుధాకర్ రెడ్డి, మహమ్మద్ రఫి, సచివాలయ కన్వీనర్ టి.నాగలక్ష్మి రెడ్డి, సర్పంచ్ మారెమ్మ, చంద్రశేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, పంచాయితి కార్యదర్శి వినోద్, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా
# ఓటర్ల జాబితా సవరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో పూర్తిగా పారదర్శకతతో ఓటర్ల జాబితా సవరణను చేస్తున్నట్లు అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్ వివరించారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన అన్ని పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిత సవరణ-2024పై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా పకడ్బందీగా తయారు చేస్తున్నామన్నారు. ఓటర్ల తుది జాబితా తయారీ, ధృవీకరణకు ముందే మరోసారి జనన, మరణాలు సరిచూసుకొని పకడ్బందీ జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. అలాగే నియోజకవర్గం మార్పు, పోలింగ్ బూత్ మార్పులు వంటి అంశాలను తనిఖీ చేయించాలని పార్టీ ప్రతినిధులు కోరగా పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితా సవరణ చేస్తున్నామని, మరోసారి తనిఖీ చేసి తుది జాబితాను రూపొందిస్తామని వెల్లడించారు.

# బస్సుయాత్రను విజయవంతం చేయండి



శిల్పా కార్తీక రెడ్డికి స్వాగతం పలుకుతున్న రైతు సంఘం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజక వర్గ కేంద్రం ఆత్మకూరులో జరుగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంతో పాటు గ్రామాల్లోని ప్రముఖ , సీనియర్ నాయకులను కలిసి బస్సు యాత్రను వియవంతం చేయాలని సాదరంగా కార్తీక రెడ్డి ఆహ్వానించారు. ఇందులో భాగంగా పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌లో ఉన్న రైతు సేవా సంఘం కార్యాలయాన్ని కార్తీక రెడ్డి సందర్శించగా రైతు సంఘం నాయకులు రహం, భైరాపురం మహబూబ్ బాష రైతులతో కలిసి కార్తీకరెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా నియోజకవర్గంలోని రైతుల కోసం అహర్నిశలు కష్టించి వారి అభివృద్ధి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆత్మకూరు ప్రాంత రైతులు చిరకాల వాంచ అయిన సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతన్న ఇంటి ఆనందాన్ని నింపిన ఘనత శిల్పాదే అని అన్నారు. తన తండ్రితోపాటు ముఖ్యమంత్రి జగన్ రైతులు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, కులమతలాకు , పార్టీలకు అతీతంగా ప్రతి రైతును ఆదుకున్నారని అన్నారు. ఈనెల 24వతేదిన జరిగే బస్సుయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మునీర్ బాష, ఇబ్రహీం, కలిలుల్లా, సయ్యద్ మీర్,రైతులు దుబ్బలింగమూర్తి, దేవమ్మ, గంగమ్మ, శిఖామణి, మండల రైతులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుడి మృతి తీరనిలోటు : ఎమ్మెల్యే ఎర్రకోట

★ కుటుంబసభ్యులకు నేనున్నానంటూ భరోసా



నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చిన్ననాటి స్నేహితుడు ఇకలేరని తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి భౌతి కాయాన్ని సందర్శించి పుష్పగుచ్చం ఉంచి నివాళ్లు అర్పించారు.. మంగళవారం ఎమ్మెల్యే ఎర్రకోటతో పాటు చదువుకున్న మిఠాయి గోవిందరాజులు (84) గుండెపోటుతో మృతి చెందారు.. ఈ విషయం తెలుసుకున్న ఆయన ఆయన ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించారు. సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి ఏఅవసరం వచ్చినా నేనున్నాను అంటూ బరోసానిచ్చారు. ఆయన వెంట దర్మకారి నాగేశ్వరరావు, రిటైడ్ పిఆర్ డిఈ నాగేశ్వరరావు, డాక్టర్ రాజ కుమారి, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీపై జేసీ సమీక్ష



మాట్లాడుతున్న జేసీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల కలెక్టర్ కార్యాలయంలోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో జిల్లాలోని ఎండియు ఆపరేటర్లు, చౌక ధరల దుకాణా డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నంద్యాల జిల్లాలో పౌర సరఫరాల విభాగం ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవహారాలపై జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో ఆయన మాట్లాడుతూ బియ్యం సరఫరా చేసే వాహన ఆపరేటర్లు ప్రతినెల 1వ తేదీన ఉదయం 7గంటల నుంచి నిత్యావసర వస్తువుల పంపిణీ మొదలు పెట్టి కనీసం 120మంది కార్డుదారులకు తప్పకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రతినెల 17వ తేదీ వరకు వారికి కేటాయించిన పరిధిలోని లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. బియ్యంతో పాటు కందిపప్పు, ఒక కేజి బియ్యం బదులు రాగులు లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు అందరూ ప్రతినెల తప్పనిసరిగా 10 వాహన ఆపరేటర్ల పంపిణీ ని తనిఖీ చేసి నివేదికలు అందజేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరాముడు, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాజు, ఎఎస్ఓ రవిబాబు, పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయ సిబ్బంది, వాహన ఆపరేటర్లు, చౌక ధరల దుకాణాదారులు పాల్గొన్నారు.

### కాంపౌండ్ వాల్ నిర్మించి
# ప్రజల ప్రాణాలను కాపాడాలి



సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** మంచినీటి స్టోరేజీ సంపు పైకప్పుభాగంలో మరమ్మత్తులు చేపట్టి కంపౌండ్ వాల్ నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ నాయకులు తిప్పన్నలు పేర్కొన్నారు. మంగళవారం ఎంఐజీ కాలనీలో ట్యాంకు వద్ద ఉన్న సంపును సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదోని పట్టణ మున్సిపాలిటీలో మంచినీటి కోసం రూ.లక్షలు వెచ్చించి రంజాల వద్ద వద్ద నీటిని ఫిల్టర్ చేస్తూ, సంపులకు సరఫరా చేస్తున్నారు. అయితే ఎంఐజీలో ఉన్న సంపు పైకప్పు సగ భాగం మరమ్మత్తులు నోచుకోక ఓపెన్‌గా ఉండడంతో చుట్టుప్రక్కల పిల్లలు ఆడుకుంటూ, ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే పెద్దహరివాణంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు రక్షణ గోడ లేకపోవడంతో సోమవారం ఇద్దరు పిల్లలు మృతి చెందారని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి సంపుకు మరమ్మత్తులు చేపట్టాలని, రక్షణ గోడ నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ప్రజలు స్వచ్ఛమైన నీటిని అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# సంక్షేమ రథసారథిని మరోసారి దీవించండి

### -మండల వైకాపా నాయకులు

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేశంలో ఎక్కడా ఎపుడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాల వరాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి దీవించండంటూ మండల వైకాపా నాయకులు కోరారు. మంగళవారం బండి ఆత్మకూరు మండలంలోని పెద్ద దేవలాపురం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని మరలా రానున్న ఎన్నికల్లో మరోసారి దీవించి మరిన్ని పథకాలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరం ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మాజీ ఎంపీపి దేశు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇస్తే తప్పకుండా నెరవేర్చే ఘనత ఆయనకు ఒక్కడికే సాధ్యమవుతుందని అలాంటి వ్యక్తిని మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవడం చాలా అదృష్టం అన్నారు. అంతేగాకుండా మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పరిపాలన అందించేటటువంటి వ్యక్తి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు. అలాంటి మరోసారి ప్రజలందరు ముఖ్యమంత్రిగా దీవించాలని ఆయన కోరారు. మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దళారి వ్యవస్థకు స్వస్థిపలికి నేరుగా సంక్షేమ పథకాలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడండ జరుగుతుందన్నారు. అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాల యొక్క పంపిణీ చేసి ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్‌సీపి ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాగాల రమణ, కో ఆప్షన్ సభ్యులు జమాల్‌బాష, మండల జేసీఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారె డ్డి, దేవలాపురం క్రిష్ణారెడ్డి, దూదేకుల బాబు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమసింహా నాయక్, బూరం శివలింగం, పార్నపల్లె సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, శేఖర్, విష్ణు, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపి, మాజీ ఎంపీపి, మండల కన్వీనర్

# మత్స్యకారులకు పూర్తి స్థాయి ప్రోత్సాహం



మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన



హాజరైన మత్స్యకారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను మత్స్యకారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సృజనసూచించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఓఎన్‌జీసీ కార్యకలాపాలో జీవనోపాధి కోల్పోయిన 23,548మంది మత్స్యకార కుటుంబాలకు నెలకు రూ.11,500 లు చొప్పున ఆరునెలలకు రూ.69వేలు నాల్గవ విడత ఆర్థిక సాయంగా రూ.161.86కోట్లను ముఖ్య మంత్రి కాపపు కార్యాలయం నుంచి మంగళవారం బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.సృజన ఏపీ బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శివశ్యామలకుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, మత్స్యశాఖ జేడీ శ్యామల, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆదాయ మార్గాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మత్స్యశాఖ అధికారి శ్యామల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సొసైటీ సభ్యులు, ఎఫ్‌డీఓలు, ఎఐఎఫ్, విఎఫ్ఎ, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో కేసులున్నా దౌర్జన్యం చేస్తున్నారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏవీ సుబ్బారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నందమూరినగర్‌లో తమ తెలుగుదేశం కార్యకర్త ప్రసాదరెడ్డికి 9ఎకరాల పైగానే వ్యవసాయ భూమి ఉందని అయితే కొందరు దౌర్జన్యంగా తమది అంటూ ప్లాట్లు వేసి రిజిష్టర్లు చేయిస్తున్నారని నంద్యాల తెలుగుదేశం నాయకులు, మాజీ ఆర్‌ఐసి చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం తన కార్యాలయంలో బాధితుడు ప్రసాద్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రసాద్‌రెడ్డికి వారసత్వంగా వచ్చిన 9ఎకరాలలో తమ స్థలం అని కొందరు అక్రమంగా రిజిష్టర్లు చేయడంతో కోర్టుకు వెళ్లడంజరిగిందన్నారు. నంద్యాల కోర్టుతో పాటు హైకోర్టులో కూడా కేసు ఉన్నా కూడా ఇటీవల ఆ పొలంలో ప్లాట్లు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అండ చూసుకుని దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బాధితుడు ప్రసాదరెడ్డి మాట్లాడుతూ తమకు వారసత్వంగా1970నుంచి వచ్చిన వ్యవసాయ పొలం తమదే అంటూ పట్టణానికి చెందిన ఒక ఆర్యవైశ్య ప్రముఖులు ప్లాట్లు వేసి తమ కుటుంబీల పేర్ల మీద అక్రమంగా రిజిష్టరు చేయించారని, రిజిస్ట్రార్ కూడా ఇందులో పాత్ర ఉందని ఆరోపించారు. తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని కోర్టులో కేసు కూడా వేయడం జరిగిందని, కోర్టులో కేసులు ఉన్నా కూడా అక్రమంగా ఎలాంటి అధారాలు లేకుండా రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు చేయడం ఏమిటో అర్థం కావడం లేదని ఆరోపించారు. ఆర్యవైశ్య కులానికి చెందిన వారు అధికార పార్టీ అండగా చూసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తమ దగ్గర అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. అలాగే పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కోర్టుల్లో కేసు నడుస్తున్నా ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడడం చూస్తుంటే చట్టాలను కూడా గౌరవించలేని పరిస్థితి ప్రస్తుతం ఉందన్నారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన గ్రంథాలయం

**చీకటి పడితే చాలు గ్రంథాలయం వద్ద వాలిపోతున్న మందుబాబులు**

**మద్యం సీసాలతో పాటు వాటర్ ప్యాకెట్లు గ్లాసులు..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో చీకటిపడితే చాలుమందు బాబులు మద్యం సీసా, వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులతో స్థానిక గ్రంథాలయం. మండల పరిషత్ ప్రాథమికపాఠశాల ఆవరణలోవాలిఅక్కడే పీకల్లోతు మద్యం సేవించి మద్యం సీసాలతో పాటుతాగేసిన మద్యం గ్లాసులు, గ్రంథాలయంలో పారవేసి నలుగురి ఉపయోగపడేగ్రంథాలయాన్ని సర్వనాశనం చేస్తున్నారని స్థానికుల విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి. మరి కొందరు అయితే మద్యం తాగిన సీసాలుతో పాటు గ్లాసులు కూడా గ్రంథాలయం వాకిటి ముందు ఉంచి వెళ్లి పోతున్నారని,మరుసటి రోజు గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయం తెరచాడానికి పోతే మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొందరు సీసాలు అక్కడే పగలు గోట్టడం వల్ల గాజుముక్కులు గ్రంథాలయానికి వచ్చేపెద్దలు పిల్లలు విద్యార్థులు కాళ్ళకు గుచ్చుకుంటాయని సిబ్బంది పాఠకులు అంటున్నారు. ఏది ఏమైనా స్థానిక పోలీసులు జోక్యం కల్పించుకొని గ్రంథాలయం ఆవరణలో పై నిఘా ఉంచి మందుబాబుల ఆట కట్టించాలని అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు ఇటు గ్రామస్తులు పోలీసు యంత్రాంగాన్ని కోరుతున్నారు.







# మంచి చేసే వ్యక్తులను మరచిపోవద్దు

**- వ్యాపారస్తులకు అండగా ఉంటా: టీజీ భరత్**



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలుకు మంచి చేసే వ్యక్తులను ఎప్పటికీ మరచిపోవద్దని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని షరాఫ్ బజర్‌లో ఆయన పర్యటించారు. వ్యాపారస్లుతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ వస్తే వ్యాపారస్తులకు అంతామంచే జరుగుతుందన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. షరాఫ్‌జబరాలో వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాను గెలిచిన వెంటనే తీరుస్తానని తెలిపారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు అందరి ఆదాయం పెంచుతానని హామీ ఇచ్చారు. ఒక్క కంపెనీ వచ్చినా అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోవచ్చానని,వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి తనపాలనచూడాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓట్లను చెక్ చేసుకోవాలని సూచించారు.

# ఉపాధ్యాయులు సస్పెన్షన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఆదోని మండలం పెద్దహరివనం ఎంపీపీఎస్ పాఠశాలలో పని చేస్తున్న హెచ్‌ఎం టి.రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయుడు మనోహర్‌ను సస్పెండ్ చేసినట్లు డీఈవో రంగారెడ్డి తెలిపారు. ఆ పాఠశాలలో 5వతరగతి చదువుతున్న మంజు, అక్బర్‌బాష అనే విద్యార్థులు సమీపంలోని నీటి ట్యాంకులో పడి మరణించారు. పాఠశాల జరిగే సమయంలో ఈ సంఘటన జరగడం వల్ల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంగా కారణంగా సస్పెండ్ చేసినట్లు డీఈవో తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని డీఈవో సూచించారు.

# ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టం చేయాలి

**– జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ప్రతి ఇచ్చే టార్గెట్లను పూర్తయిన తర్వాత ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టంగా అమలు చేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, చిన్నపిల్లల విభాగాలు మంచి పర్ఫామెన్స్ చూపిస్తున్నాయన్నారు. ఆసుపత్రిలో ఓపీ విభాగాలను ఈ హాస్పిటల్ పోర్టల్ నందు అప్‌లోడింగ్‌ను 60శాతం వరకు చేశారని ఇప్పటి నుంచి 100శాతం వరకు చేయాలన్నారు. ఆసుపత్రిలో సెవలులు మంజూరు చేసే హెచ్‌వోడీ అసిస్టెంట్లకు 20శాతం కంటే ఎక్కువ సెలవులు మంజూరు చేయరాదన్నారు. ఈ సమావేశంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్, వైద్యకళాశాల వైస్‌ప్రిన్సిపాల్ హరిచరణ్, సీఎస్ఆర్ఎంఓ హేమనళిని, హెచ్‌ఓడీలు శ్రీనివాసులు, సీతామరాయ్య, శ్రీలక్ష్మిభాయ్, ఆర్ఎంఓ వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ శివబాలనగాంజన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

# పంటలను ముసురు ముంచుతోంది

**-మిరపకు బూడిద తెగులు, రాలిపోతున్న కంది పూత**



ముసురు కమ్ముకోవడంతో బూడిద తెగులు సోకిన మిరప పంట

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమే కారు మబ్బులు కమ్ముకోవడంతో చేతికి అందేపంటలు దెబ్బతింటున్నాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజలుగా ముసురు కమ్ముకోవడంతో మిరపపంటకు బూడిదతెలుగు సోకింది. దీంతో పూత రాలిపోవడం, కాయ రాలిపోవడంతో పాటు కాయ రంగు మారి పోతుంది. దీంతో ఉన్నకాయలకు కూడా ధర పలకదని రైతులు వాపోతున్నారు. మండలంలో దాదాపు 6000 ఎకరాల మేర మిరప పంటను సాగు చేశారు. మిరపకు గిట్టుబాటు ధర ఉందన్న సమయంలో ఈ ముసురు ముంచు తొందని వారు ఆవేదన చెందుతున్నారు. అలాగే కంది పంట ను మండలంలో 2000 ఎకరాలలో సాగు చేశారు. ముసురు కారణంగా కంది వంట పూత కూడా రాలిపోతుందని కందిపంట రైతులు తెలుపుతున్నారు. ఏది ఏమైన ఈ ముసురు మిరప, కంది, వేరుశనగ పంటలకు ఇబ్బందిగామారిందని రైతులు తెలుపుతున్నారు.



పూత రాలిపోతున్న కంది పంట